**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : జూలై 9, 2017.**

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

## వివక్ష ఎదుర్కొంటున్న దళితులకు సంఘీభావం తెలపండి

పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామ పంచాయతీలో దళితులు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారని కక్షతో అగ్రవర్ణ పెత్తందారులు గత కొద్ది వారాలుగా ఆ దళితులను సాంఘిక బహిష్కరణకు గురిచేశారు. అత్యాచార నిరోధ చట్టాన్ని ఉపయోగించి ఆ పెత్తందారులను అరెస్టు చేయడానికే అధికార యంత్రాంగం చాలా సమయం తీసుకుంది. ఇప్పటికీ బహిష్కరణ కొనసాగుతోంది. ప్రభుత్వం, అధికార యంత్రాంగం పెత్తందారులకే కొమ్ముకాస్తున్నది.

చిత్తూరు జిల్లాలో చాలా ఏళ్ళుగా భారతం ఒక సాంస్కృతిక ఉత్సవంగా పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. వీటిలో దళిత కళాకారులు ముఖ్య భూమిక పోషిస్తారు. అయితే ఇటీవల కాలంలో ఈ దళిత కళాకారులను ఆలయాలలోకి రానివ్వకుండా వారిపట్ల వివక్ష చూపుతున్నారు. ఉత్సవ విగ్రహాలను దళితవాడలకు పోనివ్వడంలేదు. కొన్ని గ్రామాల్లో ఆలయాల్లోకి దళితులను ప్రవేశించనివ్వడం లేదు. ఈ వివక్షకు వ్యతిరేకంగా "దళిత భారతం" పేర కులవివక్ష వ్యతిరేకపోరాట సంఘం పాదయాత్రలు నిర్వహిస్తున్నది.

చిత్తూరు, పశ్చిమగోదావరి జిల్లాల దృష్టాంతాలు రాష్ట్రంలో కొనసాగుతున్న కులవివక్షకు, అందుకు కొమ్ముకాస్తున్న తెలుగుదేశం ప్రభుత్వ విధానాలకు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు కూడా పెత్తందారులవైపే మొగ్గు చూపడం దారుణం.

ఈ వివక్షపూరిత వైఖరిని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. అగ్రవర్ణ పెత్తందారీ దురహంకారానికి, వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న దళితులకు, వారికి అండగా నిలిచిన సంఘాలకు మద్దతు తెలుపుతోంది. రాష్ట్రంలోని అన్ని సిపిఐ(యం) పార్టీ శాఖలు జూలై 13న ప్రజలమధ్య జోలెపట్టి సంఘీభావ నిధి వసూలు చేసి పంపాలని పిలుపునిస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి